**సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి భారత్ అధికార పర్యటన (మార్చ్ 07-08, 2016)**

మార్చ్ 7, 2016

భారత విదేశాంగ మంత్రి గౌరవనీయురాలైన శ్రీమతి సుష్మా స్వరాజ్ ఆహ్వానం మేరకు, కింగ్డమ్ ఆఫ్ సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి HE Mr ఆడెల్ బిన్ అహ్మద్ అల్-జుబైర్ తన మొదటి అధికార పర్యటనపై 7-8 మార్చ్, 2016 లలో భారత్ వస్తున్నారు.

ఈ పర్యటనలో, ఇరువురు మంత్రులు రెండు దేశాల ద్వైపాక్షిక బంధములోని అన్ని అంశాలు మరియు పరస్పర ఆసక్తి కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలు చర్చిస్తారు. ఇంతక్రితం, వారు 24 జనవరి 2016 న మనామా, బహరేన్ లో జరిగిన మొదటి ఇండియా-అరబ్ లీగ్ మంత్రి స్థాయి సమావేశము సైడ్ లైన్స్ లో కలిసారు.

భారత్ మరియు సౌదీ అరేబియా ల మధ్య దగ్గరి ఇరు ప్రజల సంబంధాల పై ఆధారపడిన స్నేహపూర్వక సంబంధాలు వున్నాయి. రెండు దేశాల మధ్య 2010 లో ఏర్పడిన 'వ్యూహాత్మక భాగస్వామ్యము', రియాద్ డిక్లరేషన్ ద్వారా రాజనైతిక, ఆర్థిక, భద్రత మరియు రక్షణ రంగాలలో పటిష్టమైన సహకారాన్ని సూచించింది. ఇటివలి సంవత్సరాలలో, ఎనర్జీ సెక్యూరిటీ, వాణిజ్యం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి పరస్పర లాభదాయక రంగాలలో ద్వైపాక్షిక సహకారం కీలక పురోగతిని సాధించింది.

2014-15 లో US$ 40 బిలియన్ల ద్వైపాక్షిక వాణిజ్యంతో, సౌదీ అరేబియా మనకు నాలుగవ అతి పెద్ద ద్వైపాక్షిక వాణిజ్య భాగస్వామిగా నిలిచింది. సౌదీ అరేబియా భారత్ కు అతి పెద్ద ముడి చమురు సరఫరాదారు మరియు మన మొత్తం దిగుమతులలో 20 శాతం వారు సరఫరా చేస్తున్నారు.

భారత నాగరికుల సముదాయం సౌదీ అరేబియా లో అతి పెద్ద ప్రవాసియుల సముదాయం మరియు వారు ఆ దేశ ప్రగతికి మరియు అభివృద్ధికి చేస్తున్న సేవలు, అక్కడ చక్కగా గుర్తించబడుతున్నాయి. ప్రస్తుతం సౌదీ అరేబియా లో 2.96 మిలియన్లకు పైగా భారత నాగరికులు పని చేస్తున్నారు.

న్యూ ఢిల్లీ
మార్చ్ 7, 2016